


Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు

ఎడిటర్ : గుర్రప్పు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / సోమవారం 27 జూలై 2026






## నటుడు రమేష్ కుటుంబానికి అండగా నిలిచిన మెగాస్టార్ చిరంజీవి గారు

తోటి కళాకారుల కష్టసుఖాల్లో ఎప్పుడూ ముందుండే మెగాస్టార్ శ్రీ చిరంజీవి గారు మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. 'గబ్బర్ సింగ్' చిత్రంతో పాటు పలు చిత్రాల్లో నటించి ప్రేక్షకులను అలరించిన నటుడు రమేష్ గారు ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న చిరంజీవి గారు వెంటనే స్పందించారు. అపోలో ఆసుపత్రిలో డాక్టర్ సుబ్బారెడ్డి గారితో తరచుగా మాట్లాడుతూ రమేష్ ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్న చిరంజీవి గారు, చికిత్సకు అవసరమైన అన్ని విధాల సహాయం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన, చికిత్స ఖర్చులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకూడదనే ఉద్దేశంతో ఆయన సతీమణి గారుకి తన తరఫున 3 లక్షల చెక్కును అందజేశారు.



## మణికట్టు సర్జరీ కోసం కోయంబత్తూరుకు బయలుదేరిన రామ్ చరణ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ రేపు కోయంబత్తూరులోని ప్రముఖ గంగా ఆసుపత్రిలో మణికట్టు సర్జరీ చేయించుకోనున్నారు. 'పెద్ది' సినిమా షూటింగ్ సమయంలో ఆయన మణికట్టుకు గాయం అయినప్పటికీ, సినిమా ప్రమోషన్స్ పూర్తి చేసిన తర్వాత చికిత్స చేయించుకోవాలని నిర్ణయించుకున్నారు. రేపు కోయంబత్తూరులోని ప్రముఖ గంగా హాస్పిటల్‌లో రామ్ చరణ్‌కు సర్జరీ జరగనుంది. ఈ నేపథ్యంలో ఈరోజే మెగా కుటుంబం కోయంబత్తూరుకు బయలుదేరుతోంది. మెగాస్టార్ చిరంజీవి, సురేఖ, ఉపాసనతో పాటు కుటుంబ సభ్యులు రామ్ చరణ్‌కు తోడుగా ఉండనున్నారు.ఈ సర్జరీను ప్రముఖ డాక్టర్ ప్రవీణ్, సీనియర్ ఆర్థోపెడిక్ నిపుణుడు డాక్టర్ రాజశేఖర్ పర్యవేక్షణలో నిర్వహించనున్నారు. అత్యాధునిక ఆర్థోపెడిక్ చికిత్సలకు పేరుగాంచిన గంగా హాస్పిటల్‌లో అనుభవజ్ఞులైన వైద్య బృందం ఈ శస్త్రచికిత్స చేయనుంది.

## ఆత్మకథ రాయనున్న సూపర్‌స్టార్ సినిమాగా కూడా రానుందా?

సూపర్‌స్టార్ రజనీకాంత్ అభిమానులకు ఓ శుభవార్త. ఆయన తన జీవిత ప్రయాణాన్ని ఆత్మకథ రూపంలో అభిమానులతో పంచుకోనున్నారని నెట్టింట వార్తలు తెగ చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై ఆయన బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాకపోయినా, రజనీకాంత్ కొంతకాలంగా ఈ పుస్తకం రాసే పనిలో ఉన్నట్లు సమాచారం. ఆయన వ్యక్తిగత అనుభవాలు, వృత్తిపరమైన విజయాలు, అగ్రస్థానానికి చేరుకునేందుకు ఎదుర్కొన్న సవాళ్లు తదితర వివరాలన్నీ ఇందులో ఉండనున్నట్లు తెలుస్తోంది. కేవలం పుస్తకమే కాకుండా, ఈ ఆత్మకథను సినిమాగా (బయోపిక్) కూడా తీసుకురావాలని ఆయన భావిస్తున్నారట. ఈ ఆలోచనపై తనకు అత్యంత సన్నిహితులైన వారితో చర్చలు జరిపినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, పుస్తకం లేదా సినిమాపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన లేదు.



## 'ఓం' అక్టోబర్ 16న విడుదలకు సన్నాహాలు



జాతీయ అవార్డు గ్రహీత ధనుష్ ప్రధాన పాత్రలో 'ఆర్ టేక్ స్టూడియోస్', 'వండర్‌బార్ ఫిలిమ్స్' సంయుక్తంగా చ౹55 ప్రాజెక్ట్‌ని నిర్మిస్తోంది. 'అమరన్' లాంటి బ్లాక్ బస్టర్ సక్సెస్ తర్వాత రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ కొత్త చిత్రానికి 'ఓం' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ సందర్భంగా..

'వండర్‌బార్ ఫిలిమ్స్' ప్రతినిధి శ్రేయస్ మాట్లాడుతూ .. 'దర్శకుడు రాజ్ కుమార్ ధనుష్ గారికి నా కృతజ్ఞతలు. మీకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. అత్యధిక బడ్జెట్‌తో రూపొందుతున్న చిత్రాలలో ఇది కూడా ఒకటి. నా సినీ ప్రయాణంలో ఇదే అత్యధిక బడ్జెట్ చిత్రమని నేను భావిస్తున్నాను. అంతేకాకుండా, 'ఆర్ టేక్ స్టూడియోస్'తో కలిసి పనిచేయడం నాకు చాలా సంతోషంగా ఉంది. తమిళంలో వారికి ఇదే మొదటి చిత్రం. మా జర్నీ ఇలానే కొనసాగుతుందని ఆశిస్తున్నాను.



రాకింగ్ స్టార్ యశ్ హీరోగా గీతు మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'టాక్సిక్' విడుదలకు ఇక కేవలం నెల రోజులే మిగిలాయి. ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా కౌంట్‌డౌన్‌ను ప్రారంభిస్తూ మేకర్స్ మరో కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఫియర్, మిస్టరీ, స్టైల్ కలగలిసిన ఈ పోస్టర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది.

ఈ పోస్టర్‌లో యశ్ ప్రశాంతంగా సిగరెట్ వెలిగిస్తున్నట్లు కనిపిస్తున్నారు. పొగ, చీకటి కారణంగా ఆయన ముఖం పూర్తిగా కనిపించకుండా మిస్టరీని కొనసాగించారు. ఆయన చేతి మాత్రం రక్తంతో తడిసి ఉండటం, వేళ్ల నుంచి రక్తపు చుక్కలు జారుతూ తెల్లటి షర్ట్‌పై పడటం చూస్తే ఒక టెర్రిఫిక్ యాక్షన్ సీన్ ని చూపిస్తోంది.

## 'టాక్సిక్' నుంచి వన్ మంత్ కౌంట్‌డౌన్ పోస్టర్ రిలీజ్



Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రప్పు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / సోమవారం 27 జూలై 2026





Telugu Cinema Daily e-Paper
Regd.by Govt. of India No. UDYAM-TS-32-0009607
# విజయ చిత్ర
మా సినిమా ముచ్చట్లు

ఎడిటర్ : గుర్రప్పు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / సోమవారం 27 జూలై 2026


# డైలాగ్ కింగ్ సాయి కుమార్ బర్త్ డే స్పెషల్



నటుడు సాయికుమార్ పేరు తెలియని తెలుగు ప్రేక్షకులుండరు. ఆయన్ను తలచుకోగానే ముందు గుర్తుకు వచ్చేది ఆ గంభీరమైన గాత్రం, ఆకట్టుకునే వాచకం. ఆయన గళం ఎంతో మందిని హీరోలగా నిలబెట్టింది. ఆ గళమే ఆయనకు తిరుగులేని హీరోగా, నటుడిగా కెరీర్‌ను ఇచ్చింది. 'డైలాగ్ కింగ్'గా సాయి కుమార్ దక్షిణాది చిత్రసీమపై చెరగని ముద్ర వేశారు. కుటుంబం సినీ రంగంతో అనుబంధం కలిగి ఉంది. నటుడు పి.జె.శర్మ తనయుడిగా ఇండస్ట్రీలోకి ప్రవేశించిన అతి తక్కువ కాలంలోనే సాయి కుమార్ తనకంటూ ఓ గుర్తింపును తెచ్చుకున్నారు. 1961 జూలై 27న జన్మించిన సాయికుమార్ రీసెంట్‌గానే సినీ పరిశ్రమలో యాభై ఏళ్ల సుధీర్ఘమైన మైలురాయిని చేరుకున్నారు. సాయి కుమార్ ఇలానే మరెన్నో గొప్ప పాత్రలతో మెప్పిస్తూ, నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సంతోషంగా జీవించాలని కోరుకుందాం.

కెరీర్ ప్రారంభంలోనే సాయికుమార్ డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా పలు సినిమాల్లో హీరోలకు, ఇతర పాత్రలకు సైతం తన స్వరాన్ని అందించారు. ఆయన డబ్బింగ్ చెప్పిన తొలిచిత్రం 'సంసారం'. కొన్నాళ్ల తర్వాత బాలనటుడిగా మెప్పించారు. బాలనటుడిగా సాయికుమార్ చేసిన తొలి సినిమా 'దేవుడు చేసిన పెళ్లి'. అయితే సాయి కుమార్‌కి కన్నడలో ముందుగా క్రేజ్ లభించింది. 'పోలీస్ స్టోరీ' కన్నడలో భారీ విజయం సాధించిన తర్వాత తెలుగులోకి డబ్బింగ్ చేయగా ఇక్కడా బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. అలా సాయి కుమార్‌కి తిరుగులేని క్రేజ్ వచ్చింది.



ఇప్పుడు సాయి కుమార్ తన సెకండ్ ఇన్నింగ్స్‌లో చేతినిండా ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. రవితేజ 'ఇరుముడి', 'ధర్మస్థల నియోజక వర్గం', 'సంబరాల ఏటిగట్టు', నాగార్జున వందో చిత్రం, ఎస్వీ కృష్ణారెడ్డి వేదవ్యాస్, కిరణ్ అబ్బవరం దర్శకత్వంలో ఓ సినిమా, రోషన్ మేక 'ఏమో ఏమో ఇది', విశ్వక్ సేన్ చిత్రం, సిద్దు జొన్నలగడ్డ 'లుంగీ మాన్', నితిన్-నాని మూవీ, సత్యదేవ్ ఫుల్ బాటిల్ సినిమా, వరుణ్ తేజ్ బరి, వరలక్ష్మీ శరత్ కుమార్ కూర్మావతారం, సాయి ప్రకాష్ సాయి బాబా సినిమాల్లో కీలక పాత్రలను పోషిస్తున్నారు.

అంతే కాకుండా ఐశ్వర్య రాజేష్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న 'మూడు లాంతర్లు', కన్యాశుల్కం వెబ్ సిరీస్‌లో నటిస్తున్నారు. ఇక కన్నడలో శివ రాజ్ కుమార్ 'భైల్', నిరూప్ బండారి రూపొందిస్తున్న 'సత్య సన్ ఆఫ్ హరిశ్చంద్ర', సుదీప్ బిల్లా రంగా భాషా చిత్రాల్లో కీలక పాత్రలను పోషిస్తున్నారు. ఇలానే సాయి కుమార్ మరెన్నో గొప్ప పాత్రలతో మెప్పిస్తూ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని కోరుకుందాం.



Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / సోమవారం 27 జూలై 2026






Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 /సోమవారం 27 జూలై 2026


# ‘త్రికాల’ను విజువల్ వండర్‌గా తీర్చిదిద్దిన సినిమాటోగ్రాఫర్ పవన్ చెన్నా

## దృశ్యాకావ్యం వెనుక ఉన్న మాస్టర్ క్రాఫ్ట్

సినిమా అనేది కేవలం కథ కాదు.. అది ఒక అనుభూతి. ఆ అనుభూతిని ప్రేక్షకుల హృదయాల్లోకి తీసుకెళ్లేది కెమెరా. అలాంటి కెమెరా భాషను మాయాజాలంగా మార్చగల అరుదైన సినిమాటోగ్రాఫర్ పవన్ చెన్నా. మైథలాజికల్ ఫిక్షనల్ థ్రిల్లర్ ‘త్రికాల’ ద్వారా ఆయన తన ప్రతిభను మరో స్థాయికి తీసుకెళ్లారు. త్రికాల’ను విజువల్ వండర్‌గా తీర్చిదిద్దిన పవన్ చెన్నా గురించిన టాపిక్ ఇప్పుడు తెలుగు సినీ ఇండస్ట్రీలో ట్రెండింగ్‌గా మారింది.



శ్రద్ధాదాస్ ప్రధాన పాత్రలో, సనాతన ధర్మ రహస్యాల నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం మే 28న ప్రపంచవ్యాప్తంగా విడుదలై హిట్ టాక్ సొంతం చేసుకుంది. మణి తెల్లగూటి దర్శకత్వంలో, రాధిక--శ్రీనివాస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రాన్ని చాగంటి ప్రొడక్షన్ ఎల్‌ఎల్‌పి ప్రపంచానికి పరిచయం చేసింది. అయితే... ఈ సినిమా గురించి మాట్లాడేటప్పుడు ఒక మాట తప్పనిసరిగా వినిపిస్తుంది..

“సినిమాటోగ్రఫీ ఈ సినిమాను విజువల్ వండర్‌గా మార్చింది!”

### ఫ్రేమ్ ఫ్రేమ్‌లోనూ దైవత్వం... సస్పెన్స్!

సమకాలీన తెలుగు సినిమాలో సరికొత్త విజువల్ ట్రెండ్స్ సెట్ చేస్తున్న అద్భుతమైన సినిమాటోగ్రాఫర్లలో పవన్ చెన్నా ఒకరు. కేవలం నటీనటులను చూపించడమే కాకుండా, ప్రతి ఫ్రేమ్‌నూ ఒక కాన్వాస్‌లా మలచి లోతైన భావోద్వేగాలను పలికించడం ఆయన శైలి. మైథాలజీని ఒక మహా కావ్యంలా స్క్రీన్ పై ఆవిష్కరించారు. లార్జ్-ద్యాన్-లైఫ్ కంపోజిషన్స్, పక్కా ఫ్రేమింగ్, ఇన్-డెప్త్ విజువల్స్ ఆడియన్స్‌ను కట్టిపడేసాయి. లైటింగ్, షాడోలతో స్క్రీన్ పై అద్భుతమైన డ్రామా క్రియేట్ చేశారు. హై-కాంట్రాస్ట్ డ్రామా లైటింగ్ సెటప్స్ సినిమాలోని సూపర్ నేచురల్ టెన్షన్‌ను, హాంటింగ్ అట్మాస్పియర్‌ను పీక్స్‌కి తీసుకెళ్లాయి.

### కలర్ థియరీ మ్యాజిక్

‘సృష్టిని మింగేసే చీకటి’కి, ‘రక్షించే దైవిక కాంతి’కి మధ్య పోరాటాన్ని చూపించడానికి డార్క్ ఇన్స్-బ్లాక్ టోన్స్, గోల్డెన్ లైట్ బీమ్స్ కలయికతో సృష్టించిన విజువల్స్ హాలీవుడ్ స్థాయిలో అలరించాయి. ఇంటెన్స్ కెమెరా యాంగిల్స్, మూవ్‌మెంట్స్, క్లోజప్ షాట్స్, అద్భుతమైన డెప్త్ ఆఫ్ ఫీల్డ్‌తో సస్పెన్స్‌ను చివరి వరకు నిలబెట్టారు.

పవన్ చెన్నా ఆలోచనా విధానం ‘స్టోరీ-ఫస్ట్’ (కథే ప్రాధానం). లైటింగ్, కాంపోజిషన్, లెంసెస్ లేదా కెమెరా మూవ్‌మెంట్ ఏదైనా సరే... కథలోని మూడ్‌ను, క్యారెక్టర్స్ ఎమోషన్స్‌ను పండించడానికే వాడతారు తప్ప డిస్ట్రాక్ట్ చేయడానికి కాదు. వాణిజ్య ప్రకటనలు, మ్యూజిక్ వీడియోలు, ఫ్యాషన్ ఫిలిమ్స్ నుండి నేడు ‘త్రికాల’ వంటి పౌరాణిక థ్రిల్లర్ల వరకు ఆయన ప్రయాణంలో సాధించిన పరిణితి ఈ చిత్రంలో స్పష్టంగా కనిపించింది.

### ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్... టాలీవుడ్‌లో కొత్త బెంచ్‌మార్క్!

సినిమాలో ఉపయోగించిన హైఎండ్ ఎఫ్ఇ గ్రాఫిక్స్‌కి పవన్ చెన్నా కెమెరా వర్క్ తోడై సినిమాకి కొండంత గ్రాండియర్, రిచ్‌నెస్‌ను తెచ్చిపెట్టింది. మూడీ కలర్ టోన్స్, విజువల్ టెక్చర్, క్రిస్ప్ లైటింగ్ కంట్రోల్ ఇంటర్నేషనల్ లెవెల్‌లో ఉండి, టాలీవుడ్ టెక్నికల్ స్టాండర్డ్స్‌ను నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్లాయి.

ప్రాచీన సనాతన ధర్మం, దైవిక శక్తులు, చీకటి శక్తుల మధ్య జరిగే పోరాటాన్ని కళ్ళకు కట్టినట్టు చూపిస్తూ, దైవత్వాన్ని, మిస్టరీని విజువల్ పోయెట్రీగా మలచడంలో పవన్ చెన్నా వందకి వంద శాతం విజయం సాధించారు.

‘త్రికాల’ను విజువల్ వండర్‌గా ట్రెండింగ్‌లో నిలిచిన సందర్భంగా ఈ చిత్ర డీవోపీ డీవోపీ పవన్ చెన్నా మాట్లాడుతూ...

“ప్రతి ఫ్రేమ్ ఒక కథ చెప్పాలి... ప్రతి విజువల్ ప్రేక్షకుల్లో ఒక భావోద్వేగాన్ని కలిగించాలి అనే నమ్మకంతోనే నేను సినిమాటోగ్రఫీ చేస్తాను. నా దృష్టిలో కెమెరా అనేది కేవలం చిత్రాలను బంధించే సాధనం కాదు... దర్శకుడు ఊహించిన ప్రపంచాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చే భాష. ‘త్రికాల’ వంటి మైథలాజికల్ సూపర్ నేచురల్ థ్రిల్లర్‌లో సనాతన ధర్మం, దైవత్వం, మిస్టరీని విజువల్‌గా ఆవిష్కరించడం నాకు ఒక పెద్ద సవాల్‌గా అనిపించింది. ప్రతి సన్నివేశంలో లైటింగ్, కంపోజిషన్, కెమెరా మూవ్‌మెంట్, కలర్ టోన్ కథలోని భావోద్వేగాలకు అనుగుణంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాం. దర్శకుడు మణి తెల్లగూటి గారి విజన్‌ను తెరపై అత్యుత్తమంగా ఆవిష్కరించేందుకు మా టీమ్ అంతా ఎంతో అంకితభావంతో పనిచేశాం. ప్రేక్షకులు ఈ సినిమా విజువల్స్‌ను ఆదరిస్తూ, నా పనిని ప్రశంసించడం ఒక సినిమాటోగ్రాఫర్‌గా నాకు ఎంతో సంతోషాన్ని, మరింత బాధ్యతను ఇచ్చింది.” అని అన్నారు.

నిజమైన విజువల్ స్టోరీటెల్లింగ్ కేవలం మాటల్లో కాదు, ఫ్రేమ్ వెనుక ఉండే లోతైన భావనలలో ఉంటుందని నిరూపించిన అరుదైన టెక్నీషియన్ పవన్ చెన్నా. ‘త్రికాల – స్క్రిప్ట్ ఆఫ్ గాడ్’ చిత్రంతో తన నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటిన ఆయన, రాబోయే రోజుల్లో భారతీయ సినిమాలో మరిన్ని మైలురాళ్ళు అందుకోవడమే కాకుండా తన కెమెరా లెన్స్ ద్వారా మరిన్ని విజువల్ అద్భుతాలను ఆవిష్కరించడం ఖాయంగా కనిపిస్తోంది.





Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / సోమవారం 27 జూలై 2026







# RC17పై బిగ్ అప్‌డేట్.. స్క్రిప్ట్ లాక్ చేసిన సుకుమార్

## షూటింగ్ ఎప్పటి నుంచంటే?



RC17 Update: మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ 'పెద్ది' విజయంతో ఫుల్ జోష్‌లో ఉండగా, ఇప్పుడు అభిమానుల దృష్టి మొత్తం ఆయన నెక్స్ట్ మూవీ RC17 పైనే పడింది. 'రంగస్థలం' తర్వాత మరోసారి రామ్ చరణ్, సుకుమార్ కాంబినేషన్‌లో సినిమా రాబోతుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అయితే ఇటీవల ఈ సినిమా షూటింగ్ ఆలస్యమవుతుందనే ప్రచారం మెగా అభిమానుల్లో ఆందోళన కలిగించింది. ముఖ్యంగా 'పుష్ప', 'పుష్ప 2' చిత్రాల కోసం సుకుమార్ చాలా సమయం తీసుకున్న నేపథ్యంలో, RC17 కూడా అదే బాటలో నడుస్తుందేమోనని సోషల్ మీడియాలో చర్చ జరిగింది. అయితే తాజా సమాచారం ప్రకారం ఆ ఊహాగానాలకు చెక్ పడినట్టే కనిపిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ వర్గాల సమాచారం ప్రకారం, దర్శకుడు సుకుమార్ ఇప్పటికే RC17 ఫైనల్ స్క్రిప్ట్‌ను పూర్తిగా లాక్ చేసినట్లు తెలుస్తోంది. దీంతో ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయని సమాచారం. అభిమానులు ఊహిస్తున్నట్లుగా ఇది రెండు భాగాల సినిమా కాదని, ఒకే భాగంలో పూర్తి చేసే స్టైలిష్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందించనున్నారని తెలుస్తోంది.

ఈసారి సుకుమార్ పీరియాడిక్, మాఫియా బ్యాక్‌డ్రాప్ లాంటి కథను ఎంచుకోలేదని తెలుస్తోంది. పూర్తిగా కొత్త తరహా కమర్షియల్ యాక్షన్ కథతో రామ్ చరణ్‌ను ఇప్పటివరకు చూడని అవతారంలో చూపించేలా స్క్రిప్ట్ సిద్ధం చేసినట్లు టాక్ వినిపిస్తోంది. 'రంగస్థలం'లో చిట్టిబాబు పాత్రతో చరణ్ నటనకు మంచి గుర్తింపు తీసుకొచ్చిన సుకుమార్, ఈసారి అంతకుమించిన పాత్రను డిజైన్ చేశారనే ప్రచారం అభిమానుల్లో మరింత ఆసక్తి పెంచుతోంది. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం సెప్టెంబర్‌లో ఈ చిత్రాన్ని ఘనంగా ప్రారంభించేందుకు నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. అనంతరం నవంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించేలా షెడ్యూల్ సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో షూటింగ్ ఆలస్యం అవుతుందనే ప్రచారానికి పెద్దగా ఆస్కారం లేదని సినీ వర్గాలు భావిస్తున్నాయి.